KANCHARLA
# మనసులో మాట
నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. | సంచలన తెలుగు దిన పత్రిక

## అమరావతి

| ఎన్టీఆర్ | కృష్ణా | గుంటూరు |
| --- | --- | --- |
| పల్నాడు | బాపట్ల | ప్రకాశం |


శనివారం 18 ఏప్రిల్ 2026 | పేజీలు : 8




## రాజకీయ క్రీనీడలో..

# ఓడిన మహిళ..!!

- పార్లమెంట్‌లో వీగిన మహిళ
- పార్టీలకు మహిళా బిల్లు పట్ల చిత్తశుద్ధి లేదు
- మహిళా బిల్లుకు పునర్విభజన ముడిపెట్టడమే ప్రధాన కారణం
- నాలుగు దశాబ్దాల మహిళల ఆశలకు నీళ్ళు




**అమరావతి, పొలిటికల్ బ్యూరో (మనసులో మాట)**

మహిళ ఓడిపోయింది. దేశంలోనేపెద్ద పార్టీలు ఆడుతోన్నరాజకీయ క్రీనీడలో మహిళను ఓడగొట్టారు. నాలుగు దశాబ్దాల కల నేడు సాకారం కాబోతోందని భావించిన మహిళకు నిరాశే ఎదురైంది. మహిళ అన్నీ రంగాలలో ముందుండాలని ప్రాచారం చేసుకుంటున్న పార్టీలు మహిళా బిల్లు క్రీడలు ఆడాయన్న భావన సర్వత్రా వ్యక్తమవుతోంది. ఇప్పటి వరకు అనేక మార్లు మహిళా బిల్లు ప్రవేశ పెట్టినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. గత 20 రోజులుగా కేంద్రంలోని ఎన్‌డిఏ సర్కార్ రానున్న 2029లో పునర్విభజన జరిగిన నియోజకవర్గాలతో ఎన్నికలకు వెళతామని చెప్పింది. జనాభా దామాషా ప్రకారం సీట్లు దక్షణాది రాష్ట్రాలకు నష్టం వాటిల్లుతుందని భావించిన కేంద్రం ఇప్పుడున్న పార్టీమెంట్, అసెంబ్లీ కు 50 శాతం పెరుగితే ఇబ్బందేమి ఉండదని చెపుతోంది. అయితే వీటిని దక్షిణాది రాష్టాకు తీవ్ర నష్టం జరుగుందని తమిళనాడు, కేరళ, తెలంగాణా రాష్ట్రాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. ప్రతిపక్ష కాంగ్రెస్ సైతం వ్యతిరేకించింది. ఇది గమనించిన కేంద్రం మహిళా బిల్లుతో పునర్విభజన బిల్లును ముడి పెట్టడంతో పతిపక్షాలు తీంగ్రా వ్యతిరేకించాయి. ఫలితంగా ఓటింగ్‌లో ఎన్‌డిఏ ప్రవేశ పెట్టిన బిల్లు వీగిపోయింది. దీంతో మహిళలు తీవంగ్రా స్పందించారు. కావాలనే కేంద్రం ఈ బిల్లును తీసుకొచ్చిందని ఇక నుంచి మహిళలకు ఏం సమాధానం చెపుతుందని కాంగ్రెస్ మహిళలు మండి పడుతున్నారు. అనాధిగా మహిళలకు చట్ట సభలలో ప్రాధాన్యం కల్పించాలని కోరుతోన్న మహిళలకు ఇది ఆశని పాతమే. 2019-2024 మధ్య బీజేపికి ఫుల్ మెజారిటీ ఉన్న నేపధ్యంలో అప్పుడే ఎందుకు మహిళా బిల్లు తీసుకురాలేదు..ఇతర పార్టీల మద్దతుతో అధికారంలో ఉన్న బిజేపి ఇప్పుడెందుకు ప్రవేశ పెట్టఇంది. ఇది ఏ విధంగానా వీగిపోతుందని బీజేపికి తెలుసు. తమ పార్టీకీ ప్రజల్లో వ్యతిరేకత వస్తుందన్న భావనతో కాంగ్రెస్‌ను బ్యాడ్ చేయాలన్న భావనతోనే బీజేపి ఈ కథ నడిపిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు.

**మహిళా బిల్లు పాసైతే చట్టసభలలో మహిళదే కీలక పాత్ర:**

పార్లమెంట్‌లో మహిళా బిల్లు పాసైతే చట్ట సభలలో మహిళలే కీలక పాత్ర పోషించేవారు. కానిదురదృష్టం. నాలుగు దశాబ్దాల కల సాకారం కాబోతుందని భావించిన మహిళలు ఇక నుంచి తమకు అన్యాయం చేసిన వారికి ఎన్నికల్లో తగిన బుద్ధి చెపుతామని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**కాంగ్రెస్‌ను విలన్‌గా ప్రకటిస్తున్న బీజేపి:**

మహిళా బిల్లుకు మద్దతు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ మహిళలను మోసంచేసొందని బీజేపి అప్పుడే ప్రచారం మొదలు పెట్టింది. మహిళా బిల్లుకు సంబంధించి ముందు కాంగ్రెస్ కు ప్రతులు పంపామని హోంమంత్రి అమిత్ షా వెల్లడించారు. తీరా ఓటింగ్‌లో మహిళా బిల్లుకు ఓటు వేయలేదని ఇది మహిళలను మోసం చేయడమేనని బీజేపి వ్యాఖ్యానిస్తుంది. అయితే మహిళా బిల్లును పునర్విభజన బిల్లుతో ముడిపెట్టడమే మహిళా బిల్లు కూడా వీగిపోయిందని కాంగ్రెస్ అంటోంది. ఏది ఏమైన రాజకీయ పార్టీల క్రీనీడలో మహిళ ఓడిపోయిందని చెప్పవచ్చు.



### స్వయం సహాయక సంఘాలన్నింటికి

## రుణాలు దక్కాలి

**- జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా**

**పల్నాడు, ఏప్రిల్ 17, (మనసులో మాట):** స్త్రీనిధి రుణాలు కేవలం కొన్ని ప్రాంతాలకే పరిమితం కాకుండా జిల్లాలోని అన్ని మండలాల్లోని స్వయం సహాయక సంఘాలకు అందేలా చూడాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అధికారులను ఆదేశించారు. కొన్ని సంఘాల్లో కనీస సభ్యుల సంఖ్య లేకపోవడం వల్ల రుణ ప్రణాళిక అమలులో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఈ సమస్యను అధిగమించేందుకు అన్ని సంఘాలకు మైక్రో క్రెడిట్ ప్లాన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జిల్లాలో ఈ ఏడాది స్త్రీనిధి యాక్షన్ ప్లాన్ కింద రూ.257.44 కోట్లు, ఉన్నతి యాక్షన్ ప్లాన్ కింద రూ.42.15 కోట్లను - మిగతా వార్త 2లో

### యువత ఆన్లైన్ బెట్టింగ్ లకు పాల్పడితే

# కఠిన చర్యలు తప్పవు

**యువత ఆన్లైన్ బెట్టింగ్లకు పాల్పడి జీవితాలను జైలు పాలు చేసుకోవద్దు - ఎస్పి బి కృష్ణ రావు**



**పల్నాడు, ఏప్రిల్ 17, (మనసులో మాట):** యువత ఆన్లైన్ బెట్టింగ్ లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పల్నాడు జిల్లా ఎస్పీ బి కృష్ణారావు హెచ్చరించారు. పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం సచివాలయం సమీపంలో ఏటు జెడ్ ఆటోమొబైల్స్ షాపు నందు క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నారని సమాచారం మేరకు ఇరువురు వ్యక్తులను రెండు సెల్ ఫోను లను,రూ1,52,000 /-ఆన్లైన్ నగదును స్వాధీనం చేసుకొని సత్తెనపల్లి ఫస్ట్ ఏ జె సి జె కోర్టు నందు హాజరపరచగా వారికి న్యాయమూర్తి ప్రియదర్శిని 14 రోజులు రిమాండ్ విధించారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా చట్ట వ్యతిరేక అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడి జీవితాలను నాశనం చేసుకొని జైలు పాలు కావద్దని, తల్లిదండ్రులు తమ పిల్లలు నడవడిక ఏ విధంగా ఉందో గమనించాలని, యువతను సక్రమమైన మార్గంలో పెంచేలా కుటుంబ సభ్యులు బాధ్యత వహించాలని, అదేవిధంగా మీ మీ పరిసర ప్రాంతాల్లో ఏమైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు బెట్టింగ్ లకు పాల్పడుతున్నట్లు ఏదైనా సమాచారం ఉంటే సంబంధిత పోలీస్ స్టేషన్ లో గాని జిల్లా అధికారులకు గాని తెలియజేయాలన్నారు..జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిర్మూలన,నేర నియంత్రణయే ప్రథమ కర్తవ్యం గా విస్తృత ఆన్లైన్ బెట్టింగులపై పల్నాడు జిల్లా పోలీసులు ప్రత్యేక దాడులు నిర్వహిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు



### ముఖ్యమంత్రి చంద్రబాబు ని మర్యాదపూర్వకంగా కలిసిన డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్

**పల్నాడు , ఏప్రిల్ 17, (మనసులో మాట):** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ని మర్యాద పూర్వకంగా కలిసిన తెలుగుదేశం పార్టీ రాష్ట ఉపాధ్యక్షులు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ కలిసారు.

రాష్ట్ర కమిటీ లో స్థానం కల్పించినందుకు కొమ్మాలపాటి శ్రీధర్ ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేశారు.



## పెదకూరపాడులో జనగణపై
# అవగాహన ర్యాలీ

**పల్నాడు, ఏప్రిల్ 17, (మనసులో మాట):** పెదకూరపాడు లో జనగణన సర్వే 2027 మూడవరోజు శిక్షణ కార్యక్రమంలో తహశీల్దార్ ధనలక్ష్మి ఆధ్వర్యంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. జడ్పీ హైస్కూల్ చిన్నారులచే కచేరి సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఎలిమినేటర్ ఫీల్డ్‌కు వెళ్లి జనగణన సర్వే ప్రారంభిస్తారని తెలిపారు. గ్రామంలోని ప్రజలు తమ వివరాలను సర్వే నిమిత్తం వచ్చిన ఎలిమినేటర్లకు క్లుప్తంగా వివరించాలని కోరారు. సర్వే నిమిత్తం అధికారులకు చెప్పే ప్రతి విషయం గోప్యంగా ఉంచబడుతుందన్నారు. మీ మొబైల్ ఫోన్ ద్వారానే సర్వే చేసి వివరాలు పొందుపరుస్తారని తెలిపారు. మండల ప్రజల సహకరించాలని ఆమె కోరారు.

## స్వయం సహాయక సంఘాలన్నింటికి
# రుణాలు దక్కాలి




- మొదటి పేజీ తరువాయి లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు వెల్లడించారు. శుక్రవారం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్‌లోని గుర్రం జాషువా సమావేశ మందిరంలో నిర్వహించిన వార్షిక రుణ, జీవనోపాధుల ప్రణాళిక జిల్లా స్థాయి శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా స్వయం సహాయక సంఘాల బ్యాంకు లింకేజీలో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలవడం పట్ల కలెక్టర్ హర్షం వ్యక్తం చేస్తూ, ఇందుకు సహకరించిన బ్యాంకు ప్రతినిథులను సత్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కేవలం రుణాలు అందించడమే కాకుండా, ఏ తరహా రుణాలు పొందితే సభ్యులకు గరిష్ట ఆదాయం లభిస్తుందో క్షేత్రస్థాయిలో వివరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు బ్యాంకు రుణాల వినియోగంపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మండల స్థాయిలో అభివృద్ధి క్లస్టర్లు మరియు రైతు ఉత్పత్తిదారుల సంఘాల లింకేజీ ద్వారా ఎక్కువ మొత్తంలో రుణాలు మంజూరు చేసేందుకు ప్రత్యేక కృషి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ డైరెక్టర్, డీఆర్డీఏ పీడీ ఝాన్సీ రాణి, డీపీఎం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 29న ఎస్ఎస్ఎన్ కళాశాలలో మెగా జాబ్ మేళా

## - బ్రోచర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు




**పల్నాడు, ఏప్రిల్ 17 , (మనసులో మాట):** ఈ నెల 29న ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నరసరావుపేటలోని ఎస్ఎస్ఎన్ కళాశాలలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళా బ్రోచర్ ను నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏపీలో ఉమ్మడి కూటమి ప్రభుత్వం ఉద్యోగ కల్పనలో దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. జాబ్ క్యాలెండర్లు ప్రకటించి లక్షలాది ఉద్యోగాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎస్ ఎస్ డి సి అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. ఏపీలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వం చేపట్టిన చర్యల్లో భాగంగా ఈ మెగా జాబ్ మేళా ఏర్పాటు చేయనుంది. ఆసక్తి ఉన్న అభ్యర్థులు సంబంధిత వెబ్‌సైట్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకొని హాజరవ్వాలని సూచించారు.

# ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ఫెడరేషన్ స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ గా మాచర్ల బుజ్జి



**పల్నాడు, ఏప్రిల్ 17, (మనసులో మాట):** ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ఫెడరేషన్ ఐదవ మహాసభ విజయవాడలో జరిగింది ఈ కార్యక్రమంలో ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు హైకోర్టు గత నెలలో ఇచ్చిన తీర్పు ప్రకారం కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగంలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరిని రెగ్యులర్ చేయమని తెలుగు గంగా ప్రాజెక్టు, విజయవాడ మున్సిపాలిటీ లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగ లను తక్షణమే రెగ్యులర్ చేయాలని హైకోర్టు తీర్పు ఇవ్వడం జరిగింది. ఈ తీర్పును ఆధారంగా చేసుకుని రాష్ట్రంలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు సమాన పనికి సమానంగా వేతనం ఇవ్వాలని విజయవాడలో జరిగిన మహాసభలో తీర్మానం చేశారు. చైర్మన్ ఏవి నాగేశ్వరరావు అధ్యక్షతన స్టేట్ ఎగ్జిక్యూటివ్ బాడీని ప్రకటించిన నేపథ్యంలో బాడీలో వైద్య మిత్ర దళిత గిరిజన కాంట్రాక్టు,ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు మాచర్ల బుజ్జిని ఆంధ్ర ప్రదేశ్ గవర్నమెంట్ కాంట్రాక్ట్,ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ఫెడరేషన్ జేఏసీ లోస్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ గా స్థానం కల్పించడంతో రాష్ట్రంలోని ఎన్టీఆర్ వైద్య సేవ పథకంలో పనిచేస్తున్న వైద్యమిత్రాలు భాస్కర్ ,హుస్సేన్ ,ఆదిలక్ష్మి ,శేషగిరి, శ్రీధర్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు

## పోగొట్టుకున్న లక్ష రూపాయలు నగదు సొమ్మును ఇచ్చి
# నిజాయితీని చాటుకున్న అర్చకులు సాయిరాం



**నందిగామ ఎన్టీఆర్ జిల్లా..ఏప్రిల్ 17, (మనసులో మాట):** డబ్బులు, విలువైన వస్తువులు దొరికితే తమ సొంతం చేసుకుంటారుగానీ, పోగొట్టుకున్న వ్యక్తులకు వాటిని అప్పగించాలని ఆలోచించరు. వాటిని చూడగానే మనిషి ప్రవర్తన మారిపోతుంది. కానీ, కొందరు మాత్రం తమది కానిది ఒక్క రూపాయి కూడా ఆయాచితంగా తీసుకోడానికి ఇష్టపడరు. పరుల సొమ్ముకు ఆశపడకుండా ఆత్మాభిమానంతో ఉంటారు. తాజాగా, అలాంటి సంఘటన గురువారం సాయంత్రం నందిగామ శివారు గ్రామీణ ప్రాంతంలో చోటుచేసుకుంది. నందిగామ మండలం రాగాపురం నివాసి రుద్రవరం గొర్రెలు కొనడానికి వెళ్లి వస్తూ ఉండగా లక్ష రూపాయల బ్యాగును పోగొట్టుకున్నాడు. ఇంటికి వెళ్లి బ్యాగు లేకపోయేసరికి ఎక్కడ పోగొట్టుకున్నాడో తెలియక బాధపడుతూ ఉన్నాడు. కానీ ఆ రాత్రి ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం గొల్లమూడి శివాలయంలో ప్రధాన అర్చకులుగా పనిచేస్తున్న తొర్లపాటి సాయిరాం కు లక్ష రూపాయలు బ్యాగు రోడ్డుపై దొరికింది. వెంటనే అర్చకులు సాయిరాం గొల్లమూడి శివాలయం గ్రూపులో ఈ సమాచారాన్ని అందించారు సమాచారం తెలుసుకున్న బాధితులు గొల్లమూడి శివాలయం అర్చకుల్ని సంప్రదించారు. శుక్రవారం ఉదయం నందిగామ వినాయకుడి గుడి అర్చకులు ప్రధాన అర్చకులు ఐతవు రఘు శర్మ బాధితులని నందిగామకు పిలిపించి నందిగామ పట్టణ సిఐ ను సంప్రదించి పూర్తి వివరాలు తెలపగా పట్టణ సీఐ ఆదేశాల మేరకు నందిగామ వినాయకుడు ఆలయంలో చైర్మన్ తిరుపతిరావు ఆధ్వర్యంలో గొల్లమూడి శివాలయం ప్రధాన అర్చకులు చేతుల మీదుగా పోగొట్టుకున్న సొమ్ము నగదు 1 లక్ష రూపాయలు రాఘవపురం నివాసి అయిన వరదబోయిన మురళీకృష్ణ కు అప్పగించారు. పోయిందనుకున్నా లక్ష రూపాయలు సొమ్ము తిరిగి వచ్చేసరికి అర్చకులు సాయిరాం నిజాయితీకి ఫిదా అయ్యాడు. నందిగామ పాత బస్టాండ్ వినాయకుడి గుడి ఆలయంలో భక్తులంతా సన్నివేశాన్ని చూసి సాయిరాం నిజాయితీకి ప్రశంసలు కురిపించారు.

# విద్యుత్ షాక్ తో వివాహిత మృతి

**నిజామాబాద్, ఏప్రిల్ 17, (మనసులో మాట):** నవీపేట్ మండలం జన్నేపల్లి గ్రామంలో పెంట లక్ష్మి ( 46) అనే వివాహిత విద్యుత్ షాక్ తో మృతి చెందింది. ఉదయం తన ఇంట్లో ఉన్న బోరు మోటారు స్టార్టర్ డబ్బాకు ఉన్న స్విచ్ ఆన్ చేస్తుండగా ప్రమాద వశాత్తూ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. విద్యుత్ లైన్ లో సాంకేతిక సమస్యలు ఉన్న పట్టించుకోలేదని మృతురాలి కుటుంబ సభ్యులు ఆరోపించారు. లైన్ మెన్ గణేష్ నిర్లక్ష్యం వల్లే విద్యుత్ ప్రమాదంలో తల్లి నీ కోల్పోయామని మృతురాలి తనయుడు శివ సాయి ఆరోపించారు. కుటుంబ సభ్యులు విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ఆందోళన చేపట్టారు. లైన్ మెన్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.